
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com


17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


గురువారం 25 జూలై 2024 పేజీలు 8


# ఋణమాఫీ డబ్బులు రైతుల... ఖాతాలలో వేంటనే జమ చేయాలి

రుణమాఫీ అయిన రైతుల ఋణాలు రెన్యువల్ చేసి కొత్త ఋణాలు మంజూరు చేయాలి.
కల్హేర్ ఎస్బిఐ బ్యాంకు , ప్రాథమిక పాఠశాల ను, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఋణమాఫీ డబ్బులను రైతుల సేవింగ్ ఖాతాలలో జమ చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.బుధవారం మండల కేంద్రమైన కల్హేరులోని ఎస్బిఐ బ్యాంక్ ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఋణమాఫీ, రుణాల రెన్యువల్ ప్రక్రియలను పరిశీలించారు. బ్యాంకు పరిధిలో మొత్తం ఎంతమంది రైతులకు ఋణమాఫీలు లబ్ధి పొందారు అన్న వివరాలను బ్యాంకు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రూ. ఒక లక్ష లోపు రుణాలు ఉన్న 660 మంది రైతులకు ఋణమాఫీ వచ్చిందని బ్యాంక్ మేనేజర్ జాదవ్ సంతోష్, కలెక్టర్ కు తెలిపారు. ఇప్పటివరకు 120 మంది రైతుల బ్యాంకు సేవింగ్ ఖాతాలలో రూ. ఒక కోటి రూపాయలు జమ చేసినట్లు తెలిపారు మిగిలిన 440 మంది రైతుల ఋణమాఫీ డబ్బులు వారి సేవింగ్ ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఋణాలు సైతం చేస్తున్నట్లు తెలిపారు రైతులు 1బి తీసుకురాగానే వెంటనే షెడ్యూల్ చేసి రుణమాఫీ డబ్బులు రైతులకు అందజేస్తున్నట్లు బ్యాంకు సిబ్బంది కలెక్టర్కు తెలిపారు. వ్యవసాయ అధికారులు గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటుతో రైతులకు రుణమాఫీ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బ్యాంకు వద్ద ఆమె రైతులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇప్పించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.


వివరాలు 2లో


# ఆర్ఆర్ఆర్ భూముల పరిహారం ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు

- రైతులు అడిగిన పలు సందేహాలకు సమాధానం ఇచ్చిన కలెక్టర్
- భూ సేకరణ కోసం రైతులు సహకరించాలని కోరారు.
- రీజనల్ రింగ్ రోడ్ లో భూములు
- కోల్పోతున్న రత్నాపూర్ మరియు చిన్న చింతకుంట గ్రామస్తులతో ఆర్డిఓ కార్యాలయంలో సమావేశం

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; ఆర్ఆర్ భూముల పరిహారం విషయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చెప్పారు. బుధవారం నర్సాపూర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డితో కలిసి రీజినల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రత్నాపూర్ మరియు చిన్నచింతకుంట గ్రామస్తులతో జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రత్నాపూర్ మరియు చిన్నచింతకుంట గ్రామస్తులు పరిహారం విషయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అలైన్మెంట్ మార్పు విషయంలొ రైతులు అడగగ అలైన్మెంట్ ఎట్టి పరిస్థితుల్లోనూ మారదని ఇప్పటికే ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. న్యాయమైన పరిహారం కోసం ఇప్పుడున్న మార్కెట్ రేట్ సవరించడం కోసం జిల్లా కమిటీని వేశామని దాని ద్వారా ఇప్పుడున్న మార్కెట్ రేటు సవరించడం జరుగుతుందని, దీనివల్ల రైతులకు సరైన పరిహారం లభిస్తుందని తెలిపారు భూమికి భూమి ఇవ్వాలని కోరగా చట్టంలో అటువంటి విధానం ఏదీ లేదని కాబట్టి అది సాధ్యపడదని మెరుగైన పరిహారం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ, నర్సాపూర్, జగదీశ్వర్ రెడ్డి శివంపేట తాహసిల్దారులు పాల్గొన్నారు.

# రుణమాఫీ సమస్య పరిష్కరించాలి





- రుణమాఫీ అమౌంట్ జమగాని ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ తో సంప్రదించి సమస్యను పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి
- జిల్లాలో రుణమాఫీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది
- సాంకేతిక కారణాలతో రైతు రుణమాఫీ రైతుల సమస్యను పరిష్కరించి అర్హులకు రుణమాఫీ చేసేందుకు విశేష కృషి చేయాలి
- జిల్లాలో **47616** రుణమాఫీ లబ్ధిదారులకు **237.50** కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ
- జిల్లాలో రుణమాఫీ అమలు తీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి. ; బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో రైతు రుణ మాఫీపై జిల్లా వ్యవసాయ, లీడ్ బ్యాంకు మేనేజర్ జిల్లా కో-ఆపరేటివ్ అధికారులతో కలిసి కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.


వివరాలు 2లో


# పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ

-పలు రికార్డులను తనిఖీ చేసిన సీపీ
-గంజాయి,బెల్ట్ దుకాణాలపై చర్యలు చేపట్టాలని సూచన







వివరాలు 7లో

# అర చేతిలో అంతర్జాలంతో జాగ్రత్త

## ప్రజలు ఆశ, భయం వల్ల సైబర్ నేరాలకు గురి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అర చేతిలో అంతర్జాలంతో జాగ్రత్త ప్రజలు ఆశ, భయం వల్ల సైబర్ నేరాలకు గురి అవుతున్నారు.ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి.ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలి లేదా https://cyber-crime.gov.in/ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.బ్యాంకర్లు కూడా తమ ఖాతాదారులకు సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కల్పించాలిజిల్లా ఎస్.పి.డి..ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ బుధవారం నాడు జిల్లా ఎస్.పి.డి..ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ మాట్లాడుతూ.ఇటీవల తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన సైబర్ నేరాన్ని ప్రస్తావిస్తూ.తనకి కోరియర్ వచ్చిందని సైబర్ నేరగాడు ఫోన్ చేసి చెప్పడం అది తనది కాదని చెప్పి కాన్సిల్ చేసే క్రమంలో సైబర్ నేరగాడు పన్నిన వలలో పడి 5,00,000/- రూపాయలు పోగొట్టుకున్నారని కాబట్టి ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని సాదారణగా ప్రజలు ఆశ, భయం వల్ల సైబర్ నేరాలకు గురి అవుతున్నారని అనారు. అలాగే అసలు సైబర్ నేరాలు అనగా ఏమిటి?, సైబర్ నేరాల రకాలు మరియు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి తెలియజేయడం జరిగింది. దీనిలో భాగంగా ఫేక్ బ్యాంక్ కాల్స్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్ళు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారని, సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతి జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమ బంధువులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎవరో తెలియని నేరస్థుడు సాంకేతికతను, ప్రజల అమాయకత్వాన్ని ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్ల రూపంలో దోచుకుంటున్నారని అన్నారు. సైబర్ క్రైమ్స్ పట్ల మనమంతా అవగాహన కలిగి ఉంటే వాటి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించవచ్చని అన్నారు. అలాగే ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి యుండి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అంతేగాక సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cybercrime.gov.in/ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. బ్యాంకర్లకు విజ్ఞప్తి ఈ రోజు జిల్లా ఎస్.పి.డి ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ మాట్లాడుతూ.... బ్యాంకర్లు కూడా తమ ఖాతాదారులకు సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కల్పించాలని బ్యాంక్ ఖాతాల పాస్ వర్డ్స్ మరియు ఓటిపి లు ఎవరికి పడేతే వారికి ఇవ్వకుండా ఖాతాదారులు జాగ్రత్త పడేలా చూసే బాద్యత బ్యాంకర్ల పై ఉంటుందని కావున మారుతున్న కాలానునుగుణంగా నేరాలు కూడా కొత్త పుంతలు తొక్కుతున్నాయని బ్యాంక్ మేనేజర్లు బ్యాంక్ సిబ్బంది కూడా తమ ఖాతాదారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఈ సందర్భంగా కోరారు. సైబర్ ఫ్రాడ్ కాల్స్ మోసం జరిగే విధానం:

సైబర్ మోసగాళ్లు ప్రముఖ లోన్ సంస్థల పేర్లతో లోన్స్ ఇస్తాం అని చెప్పి మోసాలు చేస్తున్నారు. లోన్ రావాలంటే ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ, ఇతర చార్జీల కింద అమౌంట్ పంపాలని చెప్పి డబ్బులు కాజేస్తారు.

సైబర్ మోసగాళ్లు ప్రభుత్వ పథకాల పేరుతో కాల్స్ చేసి మాయమాటలు చెప్పి డబ్బులు కాజేస్తున్నారు. నిజమైన ప్రభుత్వ ఉద్యోగులు మిమ్మల్ని డబ్బులు లేదా బ్యాంకు వివరాలు అడగరు.సైబర్ మోసగాళ్లు ప్రముఖ సంస్థల పేర్లతో కాల్స్ చేసి మీకు స్క్రాచ్ కార్డ్స్ వచ్చాయని, మా కంపెనీ ఆఫర్స్ ఇస్తుంది అని చెప్పి మోసాలు చేస్తున్నారు. ఏ సంస్థలు ఎలాంటి కాల్స్ చేయవని గుర్తుంచుకోండి.



జాగ్రత్త సూచనలు :గుర్తు తెలియని వ్యక్తులు లోన్ ఇస్తాం అని చెప్తే నమ్మకండి, లోన్స్ కోసం బ్యాంక్స్ ని సంప్రదించండి.మీకు డబ్బులు వచ్చాయి అని చెప్పి మిమ్మల్ని డబ్బులు పంపించమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్లు అని గుర్తించండి.ఆఫర్స్ లేదా స్క్రాచ్ కార్డ్స్ సంబంధించి అధికారిక వెబ్ సైట్ లేదా యాప్ ద్వారా మాత్రమే క్లెమ్ చేస్కోండి https://cybercrime.gov.in/ ద్వారా, 1930 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. మోసం జరిగే విధానం: వాట్సాప్ ఫేస్బుక్ మెసెంజర్ ఇంస్టాగ్రామ్ టెలిగ్రామ్ నందు ఎవరైన తెలియని వ్యక్తి నుండి గాని, తెలిసిన ఫోటో ఉన్న ప్రొఫైల్ నుండి గాని ఏపీకే ఈఎక్స్ఈ ఫైల్ వస్తే వాటిని డౌన్లోడ్ చేసి ఇన్స్టాల్ చెయ్యకండి.అలాంటి ఏపీకే ఫైల్స్ మీ మొబైల్ కి వచ్చే కాల్స్ మరియు మెసేజెస్ ని సైబర్ మోసగాళ్లకు ఫార్వర్డ్ చేస్తాయి.ఫైల్స్ మీ కంప్యూటర్ లో వున్న మీ వ్యక్తి గత మరియు బ్యాంకింగ్ కి సంబంధిన పూర్తి వివరాలను సైబర్ మోసగాళ్లకు అందచేస్తాయి. జాగ్రత్త సూచనలు అపరిచిత వ్యక్తులు పంపిన లింక్స్ పై క్లిక్ చెయ్యకండి. వాళ్ళు పంపిన ఎలాంటి యాప్స్ ఫైల్స్ ఇన్స్టాల్ చెయ్యకండి. మీ బ్యాంకు వివరాలు మరియు ఓ.టి.పి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకండి. అన్అఫీషియల్ (అనధికార) సోర్స్, థర్డ్ పార్టీ యాప్ స్టోర్స్ నుంచి ఇన్స్టాల్ చేసుకునే యాప్స్ మాల్వేర్ స్పైవేర్ ఉంటుంది, అవి మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ పాస్వర్డను దోచేస్తాయి.సైబర్ క్రైమ్ ని చిచిచి.ఇఁడచ్చుట ఇఁటతిర్ఘు.ణనీల.తిని నందు రిపోర్ట్ చేయండి.ప్రకటనల ద్వారా మోసం జరిగే విధానం ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విటర్, గూగుల్ ప్లాట్ ఫారమ్స్ వస్తున్నా ప్రకటనలు అన్ని నిజమైనవి కాకపోవచ్చు, వాటిని నమ్మి ముందుగా డబ్బులు చెల్లించి మోసపోకండి.సైబర్ మోసగాళ్లు ఎల్రక్టోనిక్, బట్టలు మరియు ఇతర నకిలీ ప్రకటనలతో మిమ్మల్ని ఆకర్షించి మెయిల్ ద్వారా కాని మెసేజ్ ద్వారా కాని లేదా ఫోన్ కాల్ ద్వారా కాని మీ బ్యాంకు వివరాలు మరియు ఓటిపి తెలుసుకొని మీ బ్యాంకు ఖాతాలోని డబ్బులన్నీ దోచేస్తారు.కాష్ ఆన్ డెలివరీ పెట్టిన, ముందుగా మీకు నకిలీ లేదా డ్యామేజీ అయిన వస్తువులు పంపించి, మీరే వాళ్ళ కాంటాక్ట్ లోకి వెళ్లేలా చేసి, మీ బ్యాంకు వివరాలు మరియు ఓటిపి తెల్సుకొని డబ్బులు లాగేస్తారు. జాగ్రత్త సూచనలు నమ్మదగిన వెబ్ సైట్ నుండి మాత్రమే షాపింగ్ చెయ్యండి. ఆన్లైన్ లో తక్కువ ధర కి వస్తున్నాయి అని కొనుగోలు చెయ్యటానికి మీ క్రెడిట్/డెబిట్ కార్డు వివరాలు తెలియజేసి సైబర్ మోసాలకు గురి కాకండి.అపరిచిత వ్యక్తులు పంపిన లింక్స్ పై క్లిక్ చెయ్యకండి. మీ బ్యాంకు వివరాలు మరియు ఓ.టి.పి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకండి.

# ఋణమాఫీ డబ్బులు రైతుల...
# ఖాతాలలో వేంటనే జమ చేయాలి



మొదటిపేజీ తరువాయి...

అనంతరం కల్హేర్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసారు.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మండల కేంద్రమైన కల్హేర్ లోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో మూడవ తరగతి ,నాలుగవ తరగతి విద్యార్థులతో ఆమె మాట్లాడారు ఈ సందర్భంగా విద్యార్థులకు గుణిజాలు చదివిపించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు గర్భిణీ లకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు అంగన్వాడి కేంద్రం పరిధిలో ఆరుగురు గర్భిణీ లు ముగ్గురు బాలింతలు ఉండగా ఆరుగురు అంగన్వాడి కేంద్రానికి వచ్చి భోజనం చేస్తున్నట్లు అంగన్వాడి టీచర్ తెలిపారు ముగ్గురు బాలింతలు వ్యవసాయ పనుల కారణంగా భోజనాన్ని మధ్యాహ్నం ఇంటికి తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఆర్ డి ఓ అశోక చక్రవర్తి, ఎల్ డి ఎమ్ గోపాల్ రెడ్డి ,ఎమ్ ఇ ఓ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ సమస్య పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 47,616, మంది రైతులకు లక్ష లోపు రుణమాఫీ లో భాగంగా 237.50 కోట్లు రుణం మాఫీ జరిగిందని చెప్పారు

రుణమాఫీ అమౌంట్ జమ గాని ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ తో సంప్రదించి సమస్యను పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు క్షేత్రస్థాయిలో రుణమాఫీలో సమస్యలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకొని ఈ పథకం పగడ్బందీగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు రైతు రుణమాఫీ బృహత్తర కార్యక్రమం అని రైతుల శ్రేయస్సు కోరి రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని ఈ దిశగా ముందుకు పోవాలన్నారు తద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు .వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని చెప్పారు.ఇందులో ఎవరికైనా రుణమాఫీ జరగకపోతే మండల లేదా జిల్లా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.జిల్లాలో మిగిలిన రైతులకు రుణమాఫీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యను పరిష్కరించి త్వరలోనే రుణమాఫీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం సూచించిన విధంగా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని అపోహ చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి జిల్లా కోపరేటివ్ అధికారి కరుణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కృపతో వర్షాలు సమృద్ధిగా కురవాలి

## యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:గ్రామ దేవతల కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు విస్తారంగా పండాలని బొల్లారం యువజన కాంగ్రెస్ నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్'లో ఆషాడ మాసం సందర్భంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో కరుణాకర్ రెడ్డి, వి.ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో జీవించాలని కోరుకునట్లు తెలిపారు. కాలనీ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.స్థానికులు కరుణాకర్ రెడ్డి ని ,వి.ప్రవీణ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో మాధవ్ రావు, శేఖర్ , కృష్ణ రావు, రాము, సింహాచలం, సుధీర్, నాగేశ్వర్ , జనార్దన్, సాయి, ఢిల్లీ, ప్రసాద్ , చందు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఏంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాలు కనపడేలా బ్యానర్లు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సిద్దిపేట రూరల్ ఎంపీడీవోను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సిద్దిపేట రూరల్ ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రజా పాలన సేవ కేంద్రం విధులను తనిఖీ చేశారు. ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల కరెక్షన్ ను ఆన్లైన్ చేస్తున్న విధానంను పరిశీలించారు. సిద్దిపేట రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన సేవ కేంద్రం బ్యానర్ లేకపోవడంతో ఎంపిడిఓ రాఘవేందర్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేసి ప్రజాపాలన సేవ కేంద్రం అని బ్యానర్ పెట్టకపోతే ప్రజలకు ఎలా తెలుస్తదని అసహనం వ్యక్తం చేసి వెంటనే బ్యానర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం దాదాపుగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు సంబంధించి కరెక్షన్ ల దరఖాస్తులు వస్తున్నాయని స్వీకరించిన తర్వాత వెంటనే కన్జ్యూమర్ నెంబర్ ను, విద్యుత్ యుఎస్ సి నెంబర్లను ఆన్లైన్ చేసి దరఖాస్తుదారులకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైన వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.





# చేర్యాల మున్సిపాలిటీకి రెగ్యులర్ కమిషనర్ ను నియమించాలి



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల పట్టణంలో అనేక సమస్యలు విలయ తాండవం చేస్తున్న అవేమి పట్టించుకోకుండా,రెగ్యులర్ కమిషనర్ ను నియమించకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నరని సీపీఎం చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు విమర్శించారు. బుధవారం రోజున స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ముస్త్యాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ చేర్యాల పట్టణంలో అనేక వార్డులలో చెత్తాచెదారంతో మురికి కాలువల సరిగా తీయకపోవడంతో దోమల బెడద విపరీతంగా పెరిగిపోయి సామాన్య ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారని మండిపడ్డారు. సమస్యలను తీర్చాల్సిన కమిషనర్ వారానికి ఒకసారి వచ్చి చుట్టపు చూపుగా వచ్చి కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారని అన్నారు. కనీసం మురికి కాలువల చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి కూడా పట్టణంలో లేదని ఆరోపించారు.కొంతమంది కౌన్సిలర్లు తమ తమ వార్డులలో తమ చెత్త కంకర చెత్తను మోరీలలో వేస్తూ పాత బస్టాండ్ వద్ద ఉన్న మోరీలలో వేస్తూ జనాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.చిన్న చిన్న చిరుజల్లులకే అంగడి బజార్ మొత్తం గుంతల మయంగా మారుతుందని స్కూలుకు కాలేజీకి వెళ్లే విద్యార్థులు ఆ రోడ్డు వెంబడి నడవాలంటే భయపడుతున్నారని వారు అన్నారు. కొన్ని వార్డులలో చెత్తా చెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుందని ఈ సమస్యను పరిష్కరించాల్సిన మున్సిపల్ అధికారులు ఎవరూ కూడా అందుబాటులో లేకుండా ఉన్న కొద్దో గొప్పో సిబ్బంది పట్టించుకోకపోవడంతో సమస్యలకు నిలయంగా చేరి పట్టణం మొత్తం సమస్యల తో నిండిపోయిందని వారు ఆరోపణ చేశారు.వెంటనే పట్టణంలో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్,పట్టణ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, బోయిని,మల్లేశం రాళ్ల బండి భాస్కర్, ఆముదాల నర్సిరెడ్డి, రాళ్లబండి చందు,కాటం రాములు, రంజిత్ రెడ్డి,ఎండినూర్బి, భామండ్లపల్లి రమ,యడారం బ్రమ్మయ్య, బియ్య సిద్ధులు, ఎస్ డి ఇబ్రహీం, ఎండి అస్గర్, తోడంగల రామచంద్రం, బొంగోని భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈ నెల 24 నుండి 31 వరకు మేనేజింగ్ డైరెక్టర్ అదేశాను సారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాద రహిత వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతున్నదనీ సిద్ధిపేట డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి అన్నారు.ఇందులో భాగంగా బుధవారం రోజున స్థానిక డిపోలో ఇట్టి ప్రమాద రహిత వారోత్సవాలు ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు.ఇట్టి సభను ఉద్దేశించి సిద్దిపేట ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు ప్రమాదాలను జరగకుండా తీసుకునే జాగ్రత్తల పట్ల మరియు నూతనంగా వచ్చిన ప్రమాద సెక్షన్ల పట్ల ఉద్యోగులను ఉద్దేశించి వివరించి ప్రమాదాలను అరికట్టాలని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ మహేశ్వరి,అసిస్టెంట్ ఇంజనీరు రంజిత్ కుమార్ తో పాటు సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.






# నేటి నుంచి ఉచిత యోగా శిక్షణా తరగతులు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ :జిల్లా భారత్ స్వాభి మాన్ ట్రస్ట్ , వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో నేటి నుంచి ఉచిత యోగా శిక్షణా తరగతులు ప్రారంభమవుతున్నట్లు జిల్లా సారథులు తోట అశోక్ , రాములు , నిమ్మ శ్రీనివాస్ రెడ్డిలు బుధవారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. సిద్దిపేట మోహింపుర వెంకటేశ్వర స్వామి గుడి పక్కన ఉన్న శ్రీనివాస ధ్యాన మందిరంలో ఉదయం 5:30 గంటలకు తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. బిపి , షుగర్ , స్థూలకాయము , థైరాయిడ్ , వివిధ రకాల నొప్పులు , నిద్రలేమి, ఏకాగ్రత లోపం మొదలగు సమస్యలకు శిక్షణ పరిష్కారం చూపుతుందని తెలిపారు. ప్రముఖ యోగ గురువు , జాతీయ గోల్డ్ మెడలిస్టు తోట సంధ్య సతీష్ ల నేతృతంలో జరిగే ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగాసనాలు , ప్రాణాయామం , ధ్యానం , అమృత ఆహారం మొదలగు అంశాల్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

# పాఠశాలల్లో పచ్చదనం పరిశుభ్రత పాటించాలి

- వ్యాధుల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, వైద్య సిబ్బంది రాత్రి వేళల్లో అందుబాటులో ఉండాలి
- అన్ని రకాల మందులు అందుబాటు లో ఉండాలి... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .



సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి. ;. కల్హేర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, సామాజిక ఆరోగ్య కేంద్రం , నిజాంపేట్ మండలం లోని ట్రైబల్ వెల్ఫేర్ మిని గురుకుల పాఠశాలని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉంటూ, విద్యార్థుల ఆరోగ్యమే ధ్యేయంగా పాఠశాలలో పచ్చదనం -పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లీకేజీలను అరికట్టి తద్వారా త్రాగునీరును శుద్ధి చేసి ప్రజలకు అందించాలన్నారు.సీజనల్ వ్యాధులు నియంత్రణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఎక్కడైనా వ్యాధులు ప్రబలితే తక్షణమే వైద్య క్యాంపులు నిర్వహించి వ్యాధుల నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు . ముఖ్యంగా నీళ్లు, ఆహార కల్తీ వల్ల డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయని, ప్రజలు జాగ్రత్తలు పాటించే విదంగా అవగాహన కల్పించాలని అన్నారు . వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు తనిఖీ చేసి పారిశుధ్యం ఆహార తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. దోమలు నివారణ చర్యలు పాటించాలని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రం చేయు విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి పాఠశాలల్లో అవెన్యూ డ్రైవ్ చేపట్టాలని అన్నారు.నాటిన ప్రతి మొక్కను జియో టాకింగ్ చేయాలని సూచించారు. నూటికి నూరు శాతం మొక్కలు నాటి పచ్చదనం విస్తరించే విధంగాగా ఉండాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. రాత్రి వేళల్లో డాక్టర్లు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు మాత్రమే రోగులను పంపాలని, ప్రైవేట్ ఆసుపత్రులకు రోగులను పంపించవద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆర్ డి ఓ అశోక్ చక్రవర్తి, తహసీల్దార్లు నాగజ్యోతి , వెంకటేశ్వర్లు , ఎంపిడి ఓ శ్రీనివాసులు , ఆరోగ్య కేంద్రం సూపరెంటెండెంట్ అనిల్ రెడ్డి , గురుకుల ఉపాధ్యాయులు నిర్మల,పుష్పలత , ఉపాధ్యాయులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# బాలసదనంలో పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి

- పిల్లలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.
- హోమ్ పరిశుభ్రంగా ఉండేట్లు చూసుకోవాలి.
- పిల్లలకు రక్షణతో పాటు తల్లి లాగా ప్రేమతో ఉండాలి.
- సఖి కేంద్ర నిర్వహణ నిధులపై ఆరా.
- లీగల్ సహకారం అందించాలి.
- ఉమెన్ హెల్ప్ లైన్ నంబర్ పై విస్తృత ప్రచారం చేయాలి.
- **24** గంటలు మహిళలకు అందుబాటులో ఉండాలి.





సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని మహిళా,శిశు సంక్షేమ శాఖ సంబంధించిన బాలసదానం (చిల్డ్రన్ హోమ్ )మరియు శిశు గృహాన్ని జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి బుధవారం రోజున సందర్శించారు. బాలసదానంలో ఉంటున్నటువంటి పిల్లల వివవరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధించి పరిసరాల ప్రాంతాలు ఎలా ఉన్నాయి, పిల్లలకు సంబందించిన వంటగది మరియు పిల్లల డార్మెంటరీ మరియు టాయిలెట్స్ అన్ని పర్యవేక్షణ చేసి పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కాగలకుండా చూసుకోవాలని తెలిపారు. పిల్లలకు సంబందించిన భోజనం సంబందించిన మెనూ మరియు వాటికి ఎంత ఖర్చు అవుతుంది పిల్లలకి ఒక్కకరికి ఎంత అమౌంట్ ఎక్కడినుంచి వస్తుంది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. హోమ్ పరిశుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలి అని సంబంధిత హోమ్ సూపరిడెంట్ కు చెప్పడం జరిగింది. తరువాత శిశుగృహాను విక్షించగా శిశుగృహాలో పిల్లలు ఎంతమంది ఉన్నారు జిల్లానుంచి ఎంతమంది పిల్లలని దత్తతకు ఇచ్చారు అని పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిశు గృహాలో ఉన్న 4 నెలల పాప లాస్య ను ఎత్తుకొని సంతోషాన్ని పంచుకున్నారు . ఇక్కడ ఉన్న పిల్లలకి మీరే ఆలనా, పాలనా, రక్షణతొ తల్లిలాగా ప్రేమతో చూసుకోవాలి అని అక్కడ ఉన్న ఆయలకు మరియు సిబ్బంది కి సూచించడం జరిగింది. శిశుగృహ లో పిల్లల టాయిలెట్స్ కు ఇబ్బది ఉంది అని సిబ్బంది అడగడంతొ తప్పకుండా మీకు తొందరలోనే టాయిలెట్స్ కట్టిస్తాను అని చెప్పడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము తదితరులు పాల్గొన్నారు.

## అనంతరం సఖి కేంద్ర పరిశీలన

సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న సఖి కేంద్రాన్ని సందర్శించి నిర్వహణను పరిశీలించారు. సఖి కేంద్రం నిర్వహించడానికి అవసరమైన నిధులు మరియు సిబ్బంది వివరాలని తెలుసుకొని సిబ్బంది బాధిత మహిళలకు అండగా ఉండేలా విధులు నిర్వహించాలని అన్నారు. ఏదైనా గృహహింసకు గురైన వారు సఖి కేంద్రాన్ని సంప్రదించిన వెంటనే స్పందించి వారి వద్దకు వెళ్లి వారిని సఖి కేంద్రానికి తీసుకువచ్చి అవసరమైన సహకారాలు అందించాలని అన్నారు. బాధితులకు మరియు బాధ్యులను పిలిపించి విడివిడిగా మరియు సంయుక్తంగా కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యను పరిష్కరించాలని అవసరమైన వారికి లీగల్ సహకారం కూడా అందించాలని అన్నారు. బాధితులు ఐదు రోజులపాటు కేంద్రంలో ఉండడానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని అన్నారు. కుటుంబ గొడవలు, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు తదితర మహిళా సంబంధ సమస్యలు వీటి పైన సఖి కేంద్రానికి ఫిర్యాదు చేసేందుకు ఏర్పాటు చేసిన ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181 పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ ప్రతిమను ఆదేశించారు. పక్కనే గల భరోసా కేంద్రాన్ని సందర్శించి భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయని అడిగారు. 24 గంటలు మహిళలకు అందుబాటులో ఉండి. అవసరమైన మహిళలకు రక్షణ, న్యాయ సహాయం, కౌన్సిలింగ్ సేవలను అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అక్కడే నూతనంగా నిర్మిస్తున్న బాలరక్షా భవన్ ను పరిశీలించి మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను త్వరగా పూర్తిచేసి మహిళా అభివృద్ధి మరియు శిశుసంక్షేమశాఖకు అందించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి. బాలసదనం, సఖి కేంద్రం, భరోసా కేంద్ర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి కార్పొరేటర్ సింధు ఆదర్శ్ ఆధ్వర్యంలో తన నివాసంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమానికి కు బి.అర్.ఎస్ నియోజకవర్గ నాయకులు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : కేంద్రం బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి దక్కింది.మెదక్ ఎంపీగా బీజేపీ అభ్యర్థిని గెలి పించినా కేంద్రం ఎలాంటి నిధులు ఇవ్వలేదు. పట్టినాగులపల్లి-జోగిపేట- మెదక్ నూతన రైల్వేలైన్ కోసం జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఆశిస్తున్నారు. కానీ, ఈ బడ్జెట్లో దీనిపై ఎలాంటి ప్రకటన చేయకపోవ డంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తు న్నారు. రాష్ట్ర ప్రభుత్వం మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రోరైల్ విస్తరణ చేపడతామని ఇది వరకే ప్రకటించింది. మెట్రోరైల్ను సంగారెడ్డి వరకు పొడిగించాలని సంగారెడ్డి ప్రాంత ప్రజల డిమాండ్ చేస్తున్నారు. ప్రతిరోజు సంగారెడ్డి నుంచి హైదరాబాద్ కు వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో రాకపోకలు సాగిస్తుం టారు. ఈ నేపథ్యంలో మెట్రోను సంగారెడ్డి వరకు విస్తరించాలని కోరుకుంటున్నారు. ఇటీవల బీజేపీ నుంచి ఎంపీగా ఎన్నికైన రఘునందన్ రావు సంగారెడ్డి వరకు మెట్రో విస్తరణకు హామీ ఇచ్చారు. కానీ, కేంద్రం మెట్రో విస్తరణ ఊసెత్తలేదు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న రీజనల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 110 కిలోమీ టర్ల మేర ఆర్ఆర్ఆర్ ను నిర్మించనున్నారు. ఆర్ ఆర్ఆర్ భూసేకరణ, నిర్మాణ పనులకు సంబం ధించి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో ఎలాంటి నిధులు కేటాయించలేదు. రాష్ట్రానికి సంబంధించి బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ,కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,అభ్యర్థనలు ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని ఏ నీటిపారుదల ప్రాజెక్టుల కు జాతీయ హోదా మంజూరు కాలేదు.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలపై గత పదేళ్ల కాలంలో దృష్టి పెట్టడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.కేసీఆర్ గారు చెప్పినట్టు కేంద్రం లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం తో వారు చెప్పినట్టు 10-12 ఎంపీ సీట్లు బీఆర్ఎస్కు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేదా? అని అన్నారు. అనంతరం మాజీ మంత్రివర్యులు కే.టి.అర్ గారి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి మొక్క నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి.అర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి గారు, పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు,జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి గారు, పటాన్చెరువు మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్ గారు, జిన్నారం ఉద్యమకారుడు సీనియర్ బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ గౌడ్ గారు,మాజీ కార్పొరేటర్లు అంజయ్య యాదవ్ గారు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ గారు,జగన్నాథ్ రెడ్డి గారు, విష్ణువర్ధన్ రెడ్డి,పాటి సత్యనారాయణ,దేవేంద్ర చారీ,రమేష్,సర్కిల్ యూత్ ప్రెసిడెంట్ నరసింహ,మైనారిటీ సెక్రటరీ గౌస్,జిన్నారం యూత్ ప్రెసిడెంట్ ఆదిరమకృష్ణ, సోషల్ మీడియా ఇన్చార్జ్ భీం రావ్ ,మైనార్టీ నాయకులు కుటుబుద్దిన్,జావిధ్,భీమన్న నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట బీజేపీ పట్టణ శాఖ కార్యవర్గ సమావేశం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సదాశివపేట పట్టణ శాఖ కార్యవర్గ సమావేశం స్థానిక కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కే శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్పాండే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలు మున్సిపల్ వార్డులలో కౌన్సిలర్లుగా పోటీ చేసేవారు ఇప్పటినుంచి ప్రజలతో మమేకమై కేంద్రం ఇస్తున్నటువంటి అనేక పథకాలు ప్రజలకు తెలియజేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు అధిక సంఖ్యలో ప్రజలు లబ్ది పొందేలా చేయాలని ప్రజల సమస్యపై పోరాటాలు చేయాలని బిజెపి నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కూచిని సతీష్, హోసన్న గారి శ్రీశైలం, బిజెపి జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ రాజ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మధుపతి అశోక్ స్వామి, వీరేశం పట్టణ కార్యదర్శులు భవాని ప్రసాద్ యాదవ్ ,కావలి సంగమేష్ యాదవ్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ధార రాజేష్, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు గురిల్లా శివలింగం, పట్టణ యువమోర్చా అధ్యక్షులు మహేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు సాయి, ఆకాష్, కిషోర్, నర్సింలు, శ్రావణ్ మరియు మధుపతి ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లకల్ గ్రామంలో ఆదివారం బండ్లు బోనాలు

## తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్



తూప్రాన్ మేజర్ న్యూస్ : మనోరహాబాద్ మండలం కలకల్ గ్రామంలో మంగళవారం వివిధ పార్టీ నాయకులు కుల సంఘులు గ్రామ పెద్దలు సమావేశం నిర్వహించారు, ఆదివారం గ్రామ దేవతలకు పోచమ్మ, మైసమ్మ, దుర్గమ్మ, నల్ల పోచమ్మ దేవతలకు బండ్లు, బోనాలు నిర్వహించాలని తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ అధ్వరంలో గ్రామ పెద్దల సమక్షంలో మంగళవారం పార్టీలకు అతీతంగా ఏకమై ఆదివారం గ్రామ దేవతలకు బోనాలు బండ్లు నిర్వహించడం జరుగుతుందని తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ తో పాటు అన్ని పార్టీ పార్టీ నాయకులు గ్రామస్తులు కులవృత్తి వాళ్లు అందరూ సమక్షంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు

సూర్య
గురువారం 25 జూలై 2024

# ప్రజాసేవ చేయడమే కేటీఆర్ లక్ష్యం

- రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం జీరో బడ్జెట్ కేటాయించినందుకు బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్
- కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటులో నిశ్శబ్దంగా ఉండటం సిగ్గుచేటు
- రేగోడు లో కేటీఆర్ జన్మదిన వేడుకలు



రేగోడు సూర్య– మేజర్ న్యూస్: ప్రజాసేవ చేయడమే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లక్ష్యం అని అన్నారు. బుధవారం రేగోడు మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశానుసారం పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను ఇచ్చిన రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం జీరో బడ్జెట్ కేటాయించడం పట్ల సిగ్గుతో తల దించుకొని బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మాట్లాడకుండా మౌనంగా ఉండటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. బడ్జెట్లో తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించాలని లేనియెడల బిజెపి కాంగ్రెస్ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రవీందర్, మాజీ సర్పంచులు బాదనపల్లి నర్సింలు, సిద్ధారెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింలు, గ్రామ పార్టీ అధ్యక్షులు రాచోటి సుభాష్, నాయకులు రాజ్ కమల్ అమర సింహారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు మునీరోద్దీన్, రాజ్ కమల్, రఘునాథ్, నర్సింగ్ రావు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ బైక్ దుకాణాలపై పోలీసులు దాడులు

**సిఐ రంగా కృష్ణ**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని నిర్వహిస్తున్న పాత బైక్ జోన్లు పేరుతో వాహనాలు అమ్మకాలు చేస్తున్న దుకాణాలపై పోలీసులు దాడులు చేశారు, సిఐ రంగాకృష్ణ, ఎస్సై శివానందం, ఆధ్వర్యంలో బుధవారం పాత బైకులు అమ్మకాలు చేసి ఫైనాన్స్ జోన్లపై దాడులు చేసి తనిఖీలు నిర్వహించారు, పట్టణంలోని 10 బైక్ షాపులపై దాడులు చేయగా 400 బైక్లకు ఉన్నట్లు సిఐ రంగా కృష్ణ పాల్గొన్నారు, అలాగే బైక్ దుకాణాలపై ఒరిజినల్ ఆర్సిలేకుండా పాత బైకులను కస్టమర్కు ఇవ్వకూడదని పాత బైకులకు ఒరిజినల్ ఆర్సీలు లేని వాటిని సీజ్ చేస్తున్నట్లు సీఐ రంగాకృష్ణ, పేర్కొన్నారు, పాత బైకులను ఒరిజినల్ ఆర్ సి లు లేకుండా కొన్న అమ్మిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు,

# అమ్మవారి కృపతో వర్షాలు సమృద్ధిగా కురవాలి

**యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:గ్రామ దేవతల కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు విస్తారంగా పండాలని బొల్లారం యువజన కాంగ్రెస్ నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్'లో ఆషాడ మాసం సందర్భంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో కరుణాకర్ రెడ్డి, వి.ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో జీవించాలని కోరుకునట్లు తెలిపారు. కాలనీ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. స్థానికులు కరుణాకర్ రెడ్డి ని ,వి.ప్రవీణ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాధవ్ రావు, శేఖర్ , కృష్ణ రావు, రాము, సింహాచలం, సుధీర్, నాగేశ్వర్ , జనార్దన్, సాయి, ఢిల్లీ, ప్రసాద్ , చందు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

- బొల్లారం మున్సిపాల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి
- జిన్నారంలో శివాలయం నిర్మాణానికి 4 లక్షల భారీ విరాళం అందజేత
- ధన్యవాదాలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు



జిన్నారం మేజర్ న్యూస్:ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు అని కాంగ్రెస్ యువత నాయకులు,బొల్లారం మున్సిపాల్ వైస్ చైర్మన్ అంతి రెడ్డి గారి అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం జిన్నారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయం కమిటీ సభ్యులు బొల్లారంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు అనిల్ కుమార్ రెడ్డి ఆలయ గర్భగుడి స్లాబ్ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇవ్వడమే కాకుండా 4 లక్షల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని సూచించారు. ప్రశాంతతకు ఆనవాలుగా ఆలయాలు నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అనిల్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రతాపరెడ్డి, ఆనంద్ చారి, శ్రీనివాస్ యాదవ్, పల్నాటి భాస్కర్, రాజేందర్ రెడ్డి , మహేందర్ గౌడ్, శ్రీధర్ చారి, శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు: ఆర్డీవో రమాదేవి



అల్లాదుర్గం, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. బుధవారం అల్లాదుర్గం తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగ్ దరఖాస్తులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు సేవల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొంత మంది ఉద్యోగులు, సిబ్బంది విధులకు సకాలంలో రావడం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అలాంటి వారు తీరు మార్చుకోవాలని లేదంటే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధరణిలో రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. కల్యాణలక్ష్మి చెక్కులు 67 పంపిణీకి సిద్దంగా ఉన్నాయని త్వరలోనే లబ్దిదారులకు అందేలా అధికారులు చర్యలు చేపడుతారని రమాదేవి చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సతీష్ కుమార్, నాయబ్ తాహశీల్దార్ ఇమ్రాన్, గిర్దవర్లు వరలక్ష్మి, సందీప్, జూనియర్ అసిస్టెంట్లు స్వర్ణలత, సాయిలు సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు నెక్లెస్ రోడ్డు పైన మొక్కలు లేని ఖాళీ ప్రాంతంలో గులాబీ మొక్కలను కమిషనర్ ప్రసన్న రాణి బుధవారం రోజున నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనాలు మానవాళి వరాలన్నరు. సిద్దిపేట పట్టణం పచ్చదనంతో విలసిల్లుతోంది అని ప్రతి ఒక్కరూ కూడా మొక్కలకు నీరు పోసి సంరక్షించాలన్నారు. నేడు మొక్కలను మనం నాటి సంరక్షిస్తే అది చెట్టు అయి మనకు నీడను,పండ్లను ఇస్తుందన్నారు. అంతేకాకుండా వర్మీ కంపోస్ట్ యార్డ్ లో తడి చెత్త ద్వారా తయారవుతున్న ఎరువును మొక్కలకు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్), డాక్టర్.స్వామి (డెంటల్ డాక్టర్) తదితరులు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

# తూప్రాన్‌లో శ్రీ ఉజ్వని మహంకాళి జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు

**మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ**

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మహంకాళి జతర సమీపిస్తున్నందున గుడి దగ్గర స్పెషల్ సానిటేషన్ పనులను పర్యవేక్షించడం ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్ బొల్లునాగులు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలోని రావెల్లి, తాత పాపన్‌పల్లి, గ్రామ దేవతలకు బోనాలు ఏర్పాటు చేస్తున్నారు,

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:ఆర్ సి పురం డివిజన్ పరిధిలోని భారతి నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిన్నారం మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి నాయకులు ఆదర్శ్ రెడ్డి, గడీల శ్రీకాంత్ గౌడ్, వెంకటేశం గౌడ్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా మార్చిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి కార్యక్రమములపై అవగాహన సదస్సు

## ముఖ్యఅతిథిగా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ హన్మంతరెడ్డి



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : మహిళా శక్తి కార్యక్రమములపై అవగాహన సదస్సు బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెప్మా సిద్దిపేట జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ హన్మంతరెడ్డి హజరై మాట్లాడుతూ పట్టణంలోని మహిళలు ఆసక్తి గల రంగాలలో వ్యాపార పరంగా అభివృద్ధి చెందుటకై వారికోసం ప్రత్యేకంగా వివిధ బ్యాంకులు, నిధి నుండి ఋణాలు రూ. 1లక్ష నుండి 20 లక్షల రూపాయల వరకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా వారు ఉపాధిని పొందడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేటట్టు మెప్మా ముఖ్య పాత్ర వహిస్తుందని తెలిపారు. మహిళలు తమ తమ స్లం సమాఖ్యలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఆకుల రజిత మాట్లాడుతూ మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలతో కాకుండా వ్యక్తిగత రుణాలు ఇవ్వటం జరుగుతుందని, దీని ద్వారా కొత్త వ్యాపారం నెలకొల్పి అభివృద్ధి చెందాలని సూచించారు. ఇందులో కాంటీన్, క్యాటరింగ్, స్టిచ్చింగ్, సెంటర్స్,లేబర్ అడ్డ, ఈవెంట్ మేనేజ్ మెంట్, నర్సరీ, బేకరీ, కిరాణం, టైలరింగ్, బ్యూటిషన్, క్లాత్ షాప్, స్క్రాప్ బిజినెస్ ఎస్ హెచ్ జీ సభ్యులకు ఆసక్తి ఉన్న వ్యాపారంపై ఋణాలు ముద్ర ,పీఎంఈజీపీ ,పీఎంఫ్ రుణాలు అందచేయటం జరుగుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్ పై తీసుకున్న రుణాలకు 35% రాయితీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున్, మెప్మా టిఎంసి రాజు, పలు సమాఖ్య అధ్యక్షులు, ఆర్పిలు పాల్గొన్నారు.

# ఘనంగా గవ్వ వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రంలో గవ్వ వంశీధర్ రెడ్డి యువసేన మండల అధ్యక్షుడు ఎండి ఓవేజ్ సీనియర్ యూత్ నాయకులు గుగ్గిళ్ళ కార్తీక్ ఆధ్వర్యంలో గవ్వకమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు వంశీధర్ రెడ్డి అభిమానులు గజమాలతో శాలువాలతో గవ్వ వంశీధర్ రెడ్డి ని ఘనంగా సత్కరించి జన్మదిన వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వంశీధర్ రెడ్డి చిన్నతనం నుండి సామాజిక స్పృహతో పేద ప్రజలకు అండగా ఉంటూ విద్యార్థులకు యువతకి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన తెలంగాణ ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించి కరోనా కష్టకాలంలో నిరుపేదలకు తన వంతు సహాయం చేసిన గొప్ప నాయకుడు అని వారు కోహెడ మండలంలో వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అందరికీ స్ఫూర్తిగా ఉండాలని భవిష్యత్తులో ప్రజాప్రతినిధిగా ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికై సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు వంశీధర్ రెడ్డి అభిమానులు ఆత్మీయులు సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ నక్షబాట కబ్జా, అక్రమ నిర్మాణాలపై చర్యలకు వినతి



జిన్నారం మేజర్ న్యూస్:గ్రామ నక్ష బాటను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఊట్ల గ్రామస్తులు బుధవారం తాసిల్దార్ ఎంపీడీవోలను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ... ఊట్ల గ్రామంలోని సర్వేనెంబర్ 527,485 మధ్యగల నక్ష బాటను కబ్జా చేయడమే కాకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులకు విన్నవించారు. టీపాస్ ద్వారా గతంలోనే నక్ష బాటను గుర్తించి హద్దులు నిర్ణయించారని తెలిపారు. కబ్జాకు పాల్పడి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ బిక్షపతి, మండల అభివృద్ధి అధికారి అరుణ రెడ్డి లను కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్, ముదిరాజ్ నాయకులు సత్యనారాయణ, రాజు, మల్లేష్, సాయికుమార్, బిక్షపతి,నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫా జోలం విక్రమిస్తున్న వ్యక్తి అరెస్టు

## సుమారు రెండు లక్షల విలువైన 300 గ్రాములం ఆల్ఫా జోలం పట్టివేత



తూప్రాన్ =మేజర్ న్యూస్ : మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట్ గ్రామానికి చెందిన దీపక్ ను నమ్మదగిన సమాచారం మేరకు అరెస్టు చేసినట్లు నర్సాపూర్ ఎక్సైజ్ పోలీసులు తెలిపారు, వివరాల ప్రకారం గత కొంతకాలం నుండి కృతిమ కల్లులో కలిపే రెండు లక్షల విలువైన 300 గ్రాముల అల్పజోలం పట్టుకున్నట్లు వివరించారు, అల్పజూలం అమ్మకాలు చేస్తున్నట్టు సమాచారం రావడంతో ఎక్సైజ్ టార్స్కో ఫోర్స్ దాడులు చేసినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాల కోసం నర్సాపూర్ ఎక్సైజ్ సీఐ పద్మ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో పలు అనుమానాలు కలుగుతున్నాయి,

# బిజెపి మండల కార్యవర్గ సమావేశం



రామయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని బుధవారం బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్,నందా రెడ్డి,ఆర్మూర్ ప్రభారి, హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యవర్గ సమావేశంలో పార్టీ సంస్థగతంగా అభివృద్ధి గురించి దిశానిర్దేశం చేశారు.అలాగే రైతు రుణాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో నస్కల్ రోడ్డు పనులు పూర్తి చేయాలని పాదయాత్ర నిర్వహించిన గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం జరిగిందని. ఈ ప్రభుత్వమైనా రోడ్డు పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో సంస్థగత ఎన్నికల్లో బిజెపి విజయకేతనం ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి, మండల కార్యవర్గం సీనియర్ నాయకులు పప్పుల సిద్దరాంరెడ్డి, ఆముద రాజు,పంజా బాబు, నక్క స్వామి, అక్కలనవీన్, స్వామి గౌడ్,జాల పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు



రామయంపేట మేజర్ న్యూస్ : ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని హెల్త్ సూపర్వైజర్ ఉజ్వల రాణి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామంలో బుధవారం ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా ఉండాలంటే ప్రతి ఇంటి చుట్టుముట్టు మురికి నీరు చేరకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షపు నీరు నిలువకుండా చూడాలన్నారు. తొట్టిలలో డబ్బాలలో సీసాలలో నీరు నిల్వ ఉండకుండా తొలగించాలన్నారు. దోమల వలన అనేక వ్యాధులు సంభవిస్తాయని దోమలు రాకుండా నిద్రించేటప్పుడు దోమతెరలను వాడాలన్నారు. దోమల వలన విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రేమ, హెల్త్ వెల్నెస్ సెంటర్ స్టాపు ఎం ఎల్ హెచ్ పి స్వాతి,ఎంపీ హెచ్ ఏ రమ్య,అర్చన,ఆశ,కవిత, అంగన్వాడీ టీచర్ యశోద,తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా పథకంతో రైతుకు ధీమా

– ఏవో భోగేశ్వర్

కోహెడ మేజర్ న్యూస్:రైతు భీమా పథకం కోసం రైతులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కలిపించిందని కోహెడ మండల వ్యవసాయ అధికారి బోగేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు 2024 సంవత్సరం భీమా కోసం 2024 జూన్ 28 వ తేది వరకు వచ్చిన కొత్త పట్టాదారు పాసుబుకులు కలిగిన రైతులు మత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు,అదేవిధంగా అంతకముందు పట్టా పాసుబుక్ వచ్చి ఉండి రైతు భీమాకి దరఖాస్తు చేసుకోని వారు రైతు భీమా లో ఏమైనా తప్పులు ఉన్నవారు, నామినీ మార్పిడి చేసుకోవాలి అనుకున్న వారు సవరణలు చేసుకోవడానికి అవకాశం కలిపించడం జరిగింది కావున రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రైతు భీమాకి దరఖాస్తు చేసుకోవాలి.రైతు భీమా పథకానికి 18-59 సంవత్సరాలు గల రైతులు అందరూ

# బెజ్జంకి పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ అనురాధ

-పలు రికార్డులను తనిఖీ చేసిన సీపీ
-గంజాయి,బెల్ట్ దుకాణాలపై చర్యలు చేపట్టాలని సూచన







బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సిద్దిపేట సీపీ అనురాధ బుధవారం అకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.స్టేషన్ యందు సిబ్బంది విధులను తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు.విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా వ్యవహరించాలని సిబ్బందికి సీపీ అనురాధ సూచించారు. మండలంలో గంజాయి,మత్తు పదార్థాలు,బెల్ట్ దుకాణాల్లో మద్యం అమ్మకాలను నివారించేల చట్టపరమైన చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు.పోలీస్ స్టేషన్ యందు పిర్యాదు చేయడానికి వచ్చిన ప్రతి పిర్యాదుదారుడికి తిరిగి రీసీప్ట్ అందించాలని సిబ్బందికి సూచించారు.అక్రమ ఇసుక రవాణపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ముందు మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు,సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను,సీసీఆర్బీ సీఐ కమలాకర్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్, ఎస్ఐ జె.కృష్ణారెడ్డి,ఏఎస్ఐ శంకర్ రావు,హెడ్ కానిస్టేబుళ్లు ఎల్లయ్య,కనకయ్య,అంజయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జెఎస్ఆర్ జన్మదిన వేడుకలు



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను వారి అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పేదవారికి ఏ కష్టం వచ్చిన తాను ఉన్నానంటూ ఆదుకుంటూ, వేసవికాలంలో బాటసారుల దాహం తీర్చేందుకు హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా చలి వేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఏడాది కొత్తకొండ జాతరలో ప్రతి ఇంటికి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్న జెఎస్ఆర్ నిండు నూరేళ్ళు, సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు, తోట సమ్మయ్య, రాం ప్రసాద్, దేవేందర్ రెడ్డి, సంపత్ నాయక్, రవి, అనంతస్వామి, అరుణ్, రాజేందర్, మారోజు నరేష్, వెంకటేష్, భూశంకర్, ఆశాడపు శ్రీనివాస్, లక్ష్మయ్య, ప్రశాంత్, రాంబాబు, ప్రశాంత్, భూక్యా నవీన్, అశోక్, భువనగరి రాజేష్, బుర్ర రాజు, కొంకటి కిషోర్, నరేష్, గణేష్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి ప్రజలను ముంచిన బడ్జెట్

## బిఎస్పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి : పచ్చిమట్ల రవీందర్ గౌడ్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్యతరగతి ప్రజలను ముంచేదే అని బిఎస్పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లోని 48 లక్షల 20 కోట్ల రూపాయలలో తెలంగాణకు ఒక్క రూపాయి కేటాయించకపోవడం మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంపై ఎంత చిన్నచూపు ఉందో తెలుస్తుందని ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు పది సంవత్సరాల నుండి తగ్గించకపోవడం పేద మధ్యతరగతి ప్రజలను మోసం చేయడమన్నారు. జాతీయ క్రైమ్ రిపోర్ట్ నివేదిక ప్రకారం దేశంలో గత పది సంవత్సరాలలో దాదాపు లక్ష మంది రైతులు, కౌలు రైతులు చనిపోయినారన్నారు. రైతులు కనీస మద్దతు ధరల చట్టం కొరకు ఢిల్లీలొ 700 మంది రైతులు చనిపోయిన రెండు సంవత్సరాలు దీక్ష చేయడం జరిగిందన్నారు. రైతుల ప్రధాన డిమాండ్లు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, స్వామినాథన్ కమిషన్ నివేదిక ఆధారంగా 18 రకాల పంటలకు లక్ష కోట్ల సంఘటిత నిధులు కేటాయించి చట్టం చేయాలని దేశవ్యాప్తంగా ఉన్న 300 రైతు సంఘాలు రైతు డిక్లరేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ రంగాన్ని చేర్చాలని రైతులు డిమాండ్ చేశారని కానీ పార్లమెంట్లో ఎటువంటి చర్చ చేయలేదని తెలిపారు. ప్రజలపై పన్నులు మోపేందుకే పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేశారని, దేశంలో మోదీ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్, బీహార్ తప్ప వేరే రాష్ట్రాలు ఎందుకు కనపడలేదో చెప్పాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు సమన్యాయంతో బడ్జెట్ కేటాయించినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నాయకులు ఎనగందుల శంకర్, సుధాకర్, దేగల వెంకటేష్, వెల్పుల రాజు, దుండ్ర రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్తకు కోడి రామకృష్ణ అవార్డు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన సామాజిక సేవ కార్యకర్త ఆర్యవైశ్య మహాసభ సెక్రటరీ సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యుడు మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్త ప్రతిష్టాత్మకమైన కోడి రామకృష్ణ ఫిలిం అవార్డు 2024 ఎంపికయ్యారు. మంగళవారం రాత్రి హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన కార్యక్రమంలో కోడి రామకృష్ణ ఫిలిం అవార్డును మాజీ మంత్రి టీజీ వెంకటేష్ సినీ నటులు మురళీమోహన్ సుమన్ ప్రభాస్ తల్లి కవిత వాణి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ సుజాతల చేతుల మీదుగా ఉపేందర్ గుప్తా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ గుప్తా మాట్లాడుతూ తాను చేసిన సేవా కార్యక్రమాలను చూసి తనకు కోడి రామకృష్ణ అవార్డును అందించడం సంతోషంగా ఉందన్నారు. తనకు అవార్డును అందజేసిన నిర్వాహకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వివరించారు.

# పండ్ల తోటలపై రైతులకు అవగాహన కల్పించాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : బండ తోటల పెంపకం పై రైతులకు అవగాహన కల్పించాలని గ్రామీణ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి డి ఆర్ డి ఓ జయదేవ్ ఆర్య అన్నారు. బుధవారం మండలంలోని సలాక్ పూర్ ధర్మారం గ్రామాల్ని డిఆర్డిఓ సందర్శించారు. గ్రామంలోని హరిత నర్సరీలను పరిశీలించి గ్రామంలోని స్మశాన వాటిక వద్ద మొక్కలు నాటారు. ధర్మారం గ్రామంలో ప్రదీప్ అనే రైతు పొలంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నాటిన మామిడి మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మద్దూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ అధికారులు పంచాయతీ కార్యదర్శులతో వివిధ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ జయదేవ్ ఆర్య మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా మద్దూరు మండలంలో 70 వేల మొక్కలను నాటాలన్నారు. త్వరలోనే కేంద్ర బృందం మండలాన్ని సందర్శించనున్నారని సూచించారు. అని ప్రదేశంలో బోర్డులను ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులపై గ్రామపంచాయతీలో తప్పనిసరిగా తీర్మానాలు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఏడు రకాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో రామ్మోహన్ పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలి : సిపి అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని అక్కన్నపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్ .విజయ్ భాస్కర్ బుధవారం రోజున సిపి అనురాధ ను కలిసి పూల మొక్కను అందజేయగా సిపి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని అన్నారు.సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని తెలిపారు .గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని అన్నారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణకు గుండుసున్న
# 16 మంది ఎంపీలు తెలంగాణకు ఏం తెచ్చారు

- ఏమి చేయలేక పోతున్న అధికార బిజెపి ఎంపీలు.
- ఘనంగా టీఆర్ఎస్ కార్యాల యంలో కేటీఆర్ జండా వేడుకలు.
- బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డి.



రామాయంపేట మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దేశ బడ్జెట్లో 48 వేల కోట్లు రూపాయలు ప్రవేశపెట్టిన కనీసం తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా మిగిల్చారని బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ తిరుపతిరెడ్డి దుయ్యబట్టారు. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా. ఆయన పట్టణంలోని టిఆర్ఎస్ కార్యాలయంలో. పుట్టినరోజు వేడుకల అనంతరం. విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం నుండి రెండు పార్టీల నుంచి 16 మంది ఎంపీలు ఉండి కూడా రాష్ట్రానికి బడ్జెట్లో కనీస నిధులు. తేకపోవడం విచారకరమని సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ కు 15000 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన మోడీ ప్రభుత్వం కు తెలంగాణ 8 మంది ఎంపీలను గెలిపించిన ఏమి లాభమని ఆయన ప్రశ్నించారు. కేంద్ర నాయకులు ఆలోచించ ఉన్న రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు రాష్ట్రం కోసం నిధులు తేకుంటే ఏం లాభం అన్నారు. తెలంగాణ ప్రజలు నమ్ముకొని బిజెపి ఎంపీలను ఎనిమిది. మందిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు. చూపింది మొండి చేయి అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మాత్రం తెలంగాణ కోసం కొట్లాడి తెలంగాణను సాధించి తెలంగాణ అభివృద్ధి కోసమే పాటు పడ్డామన్నారు. తెలంగాణ ప్రజలకు కానీ తెలంగాణ రాష్ట్రానికి కానీ అన్యాయం జరిగితే ఊరుకునేది లేదన్నారు. . తెలంగాణ ప్రజల కోసం రాష్ట్రం కోసం ఉద్యమాలు చేపడతామన్నారు. నిధులు వచ్చేవరకు పోరాటానికి సిద్ధమవుతున్నామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్. వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి. వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ భాదె చంద్రం. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సారాపు యాదగిరి. టిఆర్ఎస్ కౌన్సిలర్లు శ్యామ్ అనిల్ కుమార్ శోభ కొండల్ రెడ్డి. చింతల యాదగిరి. టిఆర్ఎస్ నాయకులు చింతల రాములు. డాకి శ్రీను. చింటూ. హరి ప్రసాద్. అందే కొండల్ రెడ్డి. మర్కు దత్తు సగర. తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ సోషల్ వెల్ఫర్ కాలేజీకి ఆర్థిక సహాయం

## ఘనంగా సత్కరించిన కాలేజీ సిబ్బంది ప్రిన్సిపాల్ విద్యార్థులు




రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మున్సిపల్ పల్లె జితేందర్ గౌడ్ బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి బాలిక సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల రామాయంపేట పట్టణంలో ఆశ్రయంగా ఉంటున్న కాలేజీలో అనేక అసౌకర్యాలు చోటు చేసుకోగా ఉదారంగా టిఆర్ఎస్ నాయకులతో కలిసి 72,000 అత్యవసర వస్తువులను కాలేజీ విద్యార్థులకు అందించడం జరిగిందని కాలేజీ ప్రిన్సిపాల్ శిరీష తెలిపారు ఈ సందర్భంగా రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి సరాపు యాదగిరి పిఎసిఎస్ చైర్మన్ బాదె చంద్రం మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు అంది కొండల్ రెడ్డి ఐదో వార్డ్ కౌన్సిలర్ శోభ కొండరెడ్డి సారఫ్ శ్యాము బొర అనిల్ కుమార్. చింతల యాదగిరి. తదితరులకు శాలువాలు కప్పి సన్మానం చేశారు

# విద్యార్థినిల త్రాగునీటి సమస్యలు తెలుసుకొని 70,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కంతా రెడ్డి తిరుపతి రెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణములోని టీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు సరైన త్రాగునీరు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని మెదక్ నియోజక వర్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కంతా రెడ్డి తిరుపతి రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి వారి సమస్యలు తెలుసుకొని ఆర్వో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు కోసం ఈరోజు కలశాల ప్రిన్సిపాల్ గారికి 70 000 రూపాయలు అందివ్వడం జరిగింది, అలాగే భవిష్యత్ లో కూడా విద్యార్థులకు ఏటువంటి సమస్యలు ఉన్న కూడా తన దృష్టి కి తీసుకురావాలని ఆయన తెలిపారు. దీనికి కాళాశాల యాజమాన్యం మరియు విద్యార్థినిలు తిరుపతి రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సరఫ్ యాదగిరి, పట్టణ అధ్యక్షులు నాగరాజు, స్వామి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విట్టల్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ గారికి బుధవారం నాడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈయొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని మాజీ మంత్రి కేటీఆర్ గారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# హెడ్ కానిస్టేబుల్ ఈ. బాల్ రాజ్ సస్పెండ్



మర్కుక్ మేజర్ న్యూస్: -సిద్దిపేట జిల్లా మర్కుక్ పోలీస్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఈ బాల్ రాజు పోలీస్ డిపార్ట్మెంట్ సీసీఏ రూల్స్ అతిక్రమించి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన సిద్దిపేట సిపి డాక్టర్ బి అనురాధ ఆరోపణలు నిజమని తేలడంతో బుధవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ శాఖలో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# పౌరసరఫురాల నిత్యావసర

**వస్తువులు సరఫరా సమర్థవంతంగా జరగాలి.**
**వసతిగృహాలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి**
**తూనికల కొలతల అధికారులు తప్పనిసరిగా వేయింగ్ మిషన్స్ తనిఖీ చేయాలి.**
**జిల్లా పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.**



మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి. ; జిల్లాలో పౌరసరఫరాల నిత్యవసర వస్తువుల సరఫరా, పగడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. బుధవారం అదరపు కలెక్టర్ రెవిన్యూ చాంబర్లో జిల్లా పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా పంపిణీ జరుగుతున్న పిడిఎస్ కార్డు యొక్క వివరాలు మరియు క్వాలిటీ వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వసతి గృహాలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని క్షేత్రస్థాయిలో సమస్యలను ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని జిల్లా లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా రేషన్ షాపులో ఉన్న ప్రతి వేయింగ్ మిషన్ తనిఖీ చేసి మరియు ఎక్కడైనా తేడాలు ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐసిడిఎస్ కు నాణ్యత బియ్యం డెలివరీ చేయాలని టెక్నికల్ అసిస్టెంట్లచే ప్రతినిత్యం క్వాలిటీ చెక్ చేయించాలని చెప్పారు

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మాజీ, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, షెడ్యూల్ కులాల అధికారి విజయలక్ష్మి, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మాజీ ఏఎంసి ఎం ఎసయ్య

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు వహించాలని ప్రజలకు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య తెలిపారు పలు గ్రామాలలో ఉన్న పాత ఇల్లు గుడిసెలు శిథిలావస్థలో నివాసంలో ఉన్న కుటుంబాలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్త వహించాలన్నారు వాగులు వంకలు తీర గ్రామాల్లో చెరువులు అలుగులు ప్రవాహం ఎక్కువ ఉన్నాయి వాటి వద్దకు చిన్న పిల్లలను వెళ్లకుండా తమ తల్లిదండ్రులు జాగ్రత్తలు చూడాలని సూచించారు అవసరమైతే తప్ప ఎవరు బయటకు రాకూడదని బుధవారం నాడు తెలిపారు అల్పపీడనం కారణంగా నాలుగు రోజులపాటు భారీ ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రజలు అత్య అవసరమైతెనే ప్రయాణం చేయాలని సూచించారు